**కథ**

**ఆకాశం మేఘావృతమై సాయంత్రం నాలుగ్గంటలకే చిమ్మ చీకట్లు అలముకున్నాయి. చల్లగా ఈదురుగాలులు వీస్తూ, ఇప్పుడో ఇంకాస్సేపట్లోనో కుంభవృష్టి కురిసేలా వుంది.**

# కలుపుమొక్కలు

అవధానిగారికి మళ్ళీ దగ్గూ, ఆయాసం ఆరంభమై వూపిరాడనివ్వకుండా వేధిస్తున్నాయి. ఆయాసపడ్డానే, భార్య పార్వతమ్మతో అతికష్టమ్మీద చెప్పాడు కాగితం కలం తీసుకురమ్మని.

పరిస్థితిని అంచనా వేసి పార్వతమ్మ కళ్ళు తుడుచుకుంటూ తెచ్చిచ్చింది పుస్తకం, కలం. ఆవిడ చేతి ఆసరాతో లేచి కూర్చుని- వున్న ఆ ఒక్కగానొక్క ఇల్లూ పార్వతమ్మ తదనంతరం కొడుకు గోవిందుకి చెందేలా రాసి, ఆవిడకిచ్చాడు. అది కళ్ళజోడులోంచి చదివిన పార్వతమ్మ నాల్గు ముక్కల క్రింద ఆ కాగితాన్ని చించి వేసి చెప్పింది.

''పెట్టినా, పెట్టకపోయినా, మీ తర్వాత నాకున్న దిక్కు వాడేగా. అంటే నా మనకేం పదిమందున్నారనీ! ఉన్న ఒక్కగానొక్క కొడుకూ చూడకపోతాడా? అందుకని ఈ ఇల్లు వాడి పేరున ఇపుడే రాసెయ్యండి. వాడి [illegible]చనే కాలం వెళ్ళబుచ్చుతాను. నేనొక్కదాన్నీ ఒంటికాయ శొంఠికొమ్ములా ఇక్కడుండగలనా, చెప్పన్నావా?''

''పారూ! వాడీతరం కొడుకు. ఒక్కగానొక్క ఆధారమైన ఈ ఇంటిని ఇప్పుడే వాడి పేర్నరాస్తే, రేపువాడు నిన్ను చూడకపోతే నీ గతి ఏమౌతుందీ?'' ఆయాసపడుతు చెబుతున్న అతడ్ని వారిస్తూ అంది పార్వతమ్మ.

''వాడు నా కొడుకండీ! కళ్ళల్లో పెట్టుకుని పెంచాను. నా పెంపకంలో పెరిగినవాడు ఎన్నెప్పటికీ నిరాదరణగా చూడడు. నాకా నమ్మకముంది. అంచేత ఇంకేమీ ఆలోచించకుండా ఈ ఇంటిని వాడి పేర్నే రాసెయ్యండి'' స్థిరంగా చెప్పింది పార్వతమ్మ.

లేని ఓపిక తెచ్చుకుని, ఎన్నోరో మారు ఆమె చెప్పినట్లే రాసి భారం దిగిపోయినట్లు విశ్రాంతిగా నడుం వాల్చాడు. ఆ వంచిన నడుం మళ్ళీ ఎత్తకుండానే ఆఖరి వూపిరి తీసన్నాడా రాత్రే, ఇరవయ్యేళ్ళుగా శివాలయంలో అర్చకునిగా పనిచేసి, ఆ ఈశ్వరుని సాన్నిధ్యంలోనే సేదదీరడానికి.

తండ్రి కర్మకాండలు పూర్తికాగానే ఆ ఇల్లు బేరం పెట్టాడు గోవిందు.

''ఇప్పుడే ఎందుకు అమ్మడం గోవిందూ! దానికిప్పుడంత తొందరపడట మెందుకు? అద్దెకిస్తే ఏదో కాస్త అద్దె వస్తుందిగా'' అంటున్న తల్లి మాటలు పూర్తికాక ముందే అందుకున్నాడు కొడుకు.

''అమ్మా! సిటీలో నేను అద్దె కట్టలేకపోతున్నాను. అలాగని లోన్లు తీసుకుని ఇల్లు కట్టినా, అద్దెకన్నా ఎక్కువ లోన్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టాల్సి వుంటుంది. ఈ ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బుల్తో బాటు, కొంత నా సేవింగ్స్ కలిపి, స్వంత ఇల్లు సిటీలో ఏర్పాటు చేసుకుంటే, హాయిగా వుంటాం. ఒక పోర్షన్ అద్దెకిచ్చేలా కట్టుకున్నామంటే, అద్దె కూడా వస్తుంది. ఈ గొడవలన్నీ ఎందుకమ్మా! హాయిగా నీ మనవలతో కాలక్షేపం చేస్తూ కృష్ణారామా అనుకుంటూ కాలం వెళ్ళబుచ్చుదువుగాని.''

''అవునత్తయ్యగారూ! ఈ పల్లెటూర్లో ఇల్లు వున్నా, మనకేం లాభం చెప్పండి. సిటీలో మనం వుండే చోట స్వంత ఇల్లుంటే, ఎంత సుఖం మనకి. అయినా స్వంత యింట్లో ఇన్నేళ్లుగా వున్న మీరు, ఆ సిటీలో అద్దెకొంపల్లో వుండగలరా చెప్పండి?''

పంచదార పలుకుల్లా వున్న కొడుకు, కోడళ్ళ మాటలకు ఇట్టే కరిగిపోయింది పార్వతమ్మ. ఆ ఇల్లు అమ్మేసి సిటీలో నెల తిరిగేలోగానే ఇల్లు కొనేశాడు గోవిందు తన పేర్న. నెమ్మదిగా కోడలు జానకి పార్వతమ్మకి వంటిల్లు అప్పజెప్పేసి ఎప్పటి నుండో తను రంగం సిద్ధం చేసుకున్న బ్యూటీ క్లినిక్ ఓపెన్ చేసింది జానకి. సిటీలో దుబారా ఖర్చులు చేస్తే బ్రతకలేమని, పిల్లల చదువులు, ట్యూషన్స్ ఖర్చులు పెరిగిపోతున్నాయనీ, తను కొత్తగా ప్రారంభించిన బ్యూటీక్లినిక్ పాపులర్ అయ్యేవరకు కాస్త కష్టపడితే, ఆ తర్వాత [illegible] ఆదాయమనీ, అప్పుడు నౌకర్లు, చాకర్లతో [illegible]డవచ్చునీ, తీయగా మాట్లాడుతూనే అప్పటివరకూ వున్న పనిమనిషిని మాన్పించేసింది.

ఇప్పుడు ఆ ఇంట్లో పార్వతమ్మ ఫుల్ టైం నౌకరు. ఇక కోడలు ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకు ఆ క్లినిక్‌లో కాలక్షేపం. మధ్యాహ్నం రెండు గంటలపాటు లంచ్, రెస్ట్. ఇంట్లో ఏ పనీ పట్టించుకోదు జానకి. ఇంట్లో జరుగుతున్న వ్యవహారాలనసలే పట్టించుకోడు గోవిందు. ఇదివరకు ఎపుడన్నా బజారుకెళ్ళి కూరలు, సరుకులు తెచ్చేవాడు. తల్లి వచ్చాక అదీ మానేసి, సెలవు రోజుల్లో హాయిగా ఇంట్లో పిల్లలతో కేరమ్స్‌లాంటి ఇండోర్‌గేమ్స్ ఆడుతూ, సాయంత్రాలు భార్యాపిల్లలతో షికార్లకెళ్తూ కాలక్షేపం చేస్తున్నాడు. జీతంబత్తెం అక్కర్లేని నౌకరు కుదిరినంత హాయిగా వుంది వారికి పార్వతమ్మ రాక. ఆ రోజు పార్వతమ్మకి బాగా జలుబూ, దగ్గూ, జ్వరం వచ్చాయి.

''నిన్న వర్షంలో తడుస్తూ కూరలకెళ్లకపోతే ఏమయిందనీ? ప్రతిరోజూ కూర, పప్పు, పులుసూ అన్నీ యథావిధిగా కావాలావిడకి! రిక్షా ఎక్కి రావటానికేమో డబ్బులవుతాయని పీనాసితనమొకటి? ఆ పల్లెటూర్లో లాగా ఇక్కడ తినాలంటే ఎలా కుదురుతుంది? వున్నదేదో సర్దుకు తినలేరు'' హాల్లో కూర్చుని పేపర్ చదువుకుంటున్న గోవిందుకి, అలాగే ముక్కుతూ మూలుగుతూ పప్పు రుబ్బుతున్న అత్తగారు పార్వతమ్మకీ వినబడేలా, రుసరుసలాడుతూ వంట చేస్తూ జానకి అంటున్న మాటలు విని నిర్ఘాంతపోయింది పార్వతమ్మ.

సరిగ్గా కూరలకి సరిపడా డబ్బులిచ్చి దగ్గిరేనూ, నడిచే రండి, రిక్షా అక్కర్లేదూ అని తనకి గట్టిగా చెప్పినా కూడా రిక్షా ఎలా ఎక్కుతుంది? పైగా త్వరగా వచ్చేయమని చెప్పింది. మళ్ళీ వంట ఎక్కడ ఆలస్యమవుతుందోనని, వానొస్తున్నా లెక్క చేయకుండా గబగబా నడిచొచ్చింది. అయినా కూర, పప్పు, పులుసూ, పంచభక్ష్య పరమాన్నాలూ కావాలని తానెప్పుడంది? ఏవిటి జానకిలా మాట్లాడుతోందీ? రోజూ నేనేగా వంట చేస్తున్నానూ? ఒక్క రోజు చెయ్యాల్సొచ్చిందని ఇన్ని మాటలా? అయినా వాడేమిటి అలా అన్నీ వింటూ కూడా ఏం మాట్లాడడు? కనీసం ''అమ్మా, నీకు ఒంట్లో ఎలా వుంది? బాగోలేనప్పుడు కూడా ఈ పనులెందుకు? రెస్టు తీసుకో.'' అనడేం? ఎలా అంటాడులే, వెర్రి నాగన్నని కొంగున ముడేసుకుందిగా పెళ్ళాం? లేకపోతే తన మీద అభిమానం లేకనా వాడికి?'' ఇలా సాగుతున్నాయా వెర్రితల్లి ఆలోచనలు.

అలా ఆరంభమైన పార్వతమ్మ జలుబు, జ్వరం- టైఫాయిడ్‌గా తేలి చెప్పాడు డాక్టర్. అప్ప టిదాకా ఆవిడ సేవలతో ఖంగా కాలం వెళ్ళబు చ్చిన జానకి- ఆవిడకి డు సేవలు చేయా లంటే, పెప్పై వెక్కాయ ంతున పడినట్లై, ఆ ఉక్రోషాన్ని మాటలతో క టం మొదలెట్టింది.

''వున్నదీ, మన్నదీ అన్నీ వూడ్చి పెట్టి, కూతురికి పెద్ద గొ ప్ప బాంకు వుద్యోగస్థుణ్ణి తెచ్చి చేసి రుగా! ఆ కూతుర్నీ, అల్లుడినీ వ ), సేవలు చెయ్యమనండి. ఒక్క వ వరాలుం డని కూడా చూడకుం , వంటి మీనున్న నగలన్నీ, కూతురి ళ్ళి కోసం అమ్మేశారు. ఏం? ఒక్క గాజులజ తైనా, నాకిచ్చారా? నేనెంద కు చేయా లీవిడకి సేవలు?'' ఇలా పార్వతమ్మ వినేలాగానే మాట్లాడ్డం మొదలెట్టింది జానకి.

''అదేవిటి గోవిందూ ఆడపిల్లని కన్నందుకు తల తాకట్టు పెట్టుకు నైనా, దాన్ని ఒకింటిదాన్ని చెయ్యా ల్సిన బాధ్యత మనకుంది కదా! వాళ్ళు వాళ్ళడిగిన కట్నానికి న దగ్గర డబ్బులు చాలదనేగా, నగలన్నీ అమ్మింది. అన్నీ తెలుసు డే జానకి అలా మాట్లాడుతుంటే నువ్వైనా తెలియ చెప్పొచ్చు గదా బాబూ! నీవీ వినట్లూరుకుంటావేంరా అయినా ఒంట్లో బాగాలేనప్పుడు కూతురూ, అల్లుడూ వచ్చి ఎందుక చేస్తారు? లేక నేను వాళ్ళింటికెళ్ళి ఏ గా చేయిం చుకుంటాను?''

నీరసంగా మంచంలో పడుకుని తల్లి అంటున్న దానికి గోవిందు సమాధానం విన్న పార్వత మ్మ మనసు మరీ తల్లడిల్లిపోయింది.

''అది అంటున్న దాంట్లో తప్పేం వుందమ్మా! జానకి పినత కొడుక్కి గౌరిని చేసు కుంటామని అడగలేదూ ట్నం అక్కరలేకుండా, విన్నారా? మన తాహతుక మించిన సంబంధానికి పోయి, వున్నదంతా వూడ్చి పెట్టి చేసారు. ఏం? నీ కోడలు కోసం ఒక ాము బంగారమన్నా వుంచావా? పెద్ద ఆస్తులు కట్టబెట్టిన తల్లిదండ్రు లనే కోడళ్ళూ, కొడుకు లూ నిర్లక్ష్యం చేస్తున్న రోజులివి. ఏం కట్టబెట్ రని, నోర్మూసుకుని ప్రేమగా నీకు సేవలు చేస్త ంది నీ కోడలు?''

'అవును. మీ నాన్న మాటలు వినకుండా, మూడు లక్షలు విలువ చే ఆ యిల్లు గౌరి కసా యివాడిని నమ్మినట్టు, నే నిన్ను నమ్మి, నీపరం శాను చూడూ! ఆ అమాయకత్వానికి, అజ్ఞానా కి, నాకు పడదగ్గ శిక్ష ఇదే! అనండి ఇంకా నండి. జానకి పినతల్లి కొడుకెలాంటివాడో? ందుకని కానీ కట్నం అక్కర్లేకుండా చేసుకుంటా న్నారో నీకు తెల్సీ, తక్కువ ఖర్చుతో చెల్లెలి ళ్ళి బాధ్యత వదిలిందే చాలని చూస్తున్నావనీ



నాడర్థం చేసుకోలేకపోయిన నా అజ్ఞానానికి ఇదే శిక్ష!' పైకి ఎవర్నీ, ఏమీ అనకుండా లోలోపలే, ఇలాంటి ఆలోచనలతో కుంగిపోతున్న ఆమె ఆరోగ్యం మరీ కృంగిపోగా, గోవిందిచ్చిన టెలి గ్రాంతో తల్లిని చూట్టానికొచ్చిన గౌరి, వదిన మాటిపోటీ మాటలు, అన్నయ్య నిర్లక్ష్యం, తల్లి ఆ ఇంటిలో అనుభవిస్తున్న హీనమూ అన్నీ తనున్న నాల్గురోజుల్లో అర్థమై, భర్త రాకేష్‌కి ఫోన్ చేసి, పిలిపించి అతడితో ఆలోచించి, తల్లిని తన కూడా తీసుకుని వెళ్ళింది. కూతురి సేవలలో మనశ్శాంతీ, విశ్రాంతి రెండూ దొరకటంతో పార్వతమ్మ నెలరోజుల్లో కోలుకుంది.

**ఎస్.విజయలక్ష్మి ప్రసాద్**

ఆరోజు ఆదివారం సాయంత్రం మనవళ్ళి ద్దర్నీ తీసుకుని గుడికి వెళ్ళొచ్చిన పార్వతమ్మ పిల్ల లిద్దరూ బయటే ఆడుకోవడానికెళ్ళగా, తను పెర ట్లోకెళ్ళి, కాళ్ళు కడుక్కుందామని వెళ్ళి, బెడ్ రూంలోంచి వినబడుతున్న మాటల్ని, యథాలా పంగా ఆలకించి, తన గురించే అవడంతో వింటూ వుండిపోయింది, అది అపరాధమని మనసు హెచ్చరిస్తున్నా. అది అల్లుడు రాకేష్ గొంతు.

''ఒంట్లో బాగుండలేదని తీసుకొచ్చావు. బాగానే వుంది. ఇప్పటికి ఆవిడ మందులకనీ అవనీ ఇవనీ, రెండు వేలు ఖర్చుపెట్టాం. ఇంకా ఎంతకాలం మన దగ్గరుంచుకుంటాం? చెల్లాయిని పురిటికి తీసుకురావడానికెళ్ళిన మా అమ్మ ఎల్లుండి వచ్చేస్తుంది. అసలే మీవాళ్ళంటే మా అమ్మకి సరిపడదు పెళ్ళిలో మర్యాదలూ, లాంఛ నాలూ సరిగా జరపలేదని. ఇప్పుడు వియ్యపురాళ్ళి ద్దరూ ఒకే ఒరలో రెండు కత్తుల్లా చుర చుర మంటూ, ఇల్లు నరకం చేస్తారు. అంచేత మీ అన్న య్యకి ఫోన్‌చేసి, ఈవిడని తీసికెళ్ళమని చెప్తాను.''

''నా మీద దయువుంచి అప్పుడే పంపించ కండి. ఇప్పుడిప్పుడే అమ్మ కోలుకుంటున్నది. మీకు తెలీదు. వదినకిష్టం లేదు అమ్మని దగ్గరుం చుకుని చెయ్యడం. అమ్మకా ఇప్పుడే వాళ్ళందరికీ దాసీలా సేవలందించే ఓపిక లేదు. వదిన సూటి పోటి మాటలతో అవమాని హింసించి చంపు తుంది. ప్లీజ్! ఇంకో నెలరోజులిక్కడే వుండని వ్వండి. ఇప్పటికే మానసికంగా కూడా బలహీనమై పోయింది అమ్మ. అమ్మకీ అత్తయ్యకీ మధ్య నేను వారిధిలా వుండి, గొడవలు రాకుండా చూసుకుం టాను ప్లీజ్! నా బాధనర్థం చేసుకోండి. మనం లేక పోతే అమ్మకిప్పుడు మనశ్శాంతిగా తలదాచుకునే వేరే తావు లేదు'' అభ్యర్థిస్తున్నట్లు చెబుతోంది గౌరి.

''మీనింగ్‌లెస్‌గా మాట్లాడతావేంటి 'గౌరీ! మూడు లక్షల విలువ చేసే ఇల్లు, మీ అన్నయ్య చేతుల్లోనేగా పెట్టింది మీ అమ్మ! ఆ విశ్వాసం పెట్టుకునైనా కొడుగ్గా బాధ్యత పెట్టుకునైనా చేయాల్సినవాడు మీ అన్న! అల్లుడిగా నాకేం బాధ్యత వుంది? ఆవిడని నా దగ్గరుంచుకుని చూట్టానికి, చెయ్యడానికీనూ. ఆవిడిక్కడే ప్రశాంతంగా కాలం గడుపుతోంది కదా! పీడ విరగ డైందనుకుని, చేతులు దులుపుకుంటాడు మీ అన్న. మీ వదినంతకన్నా తెలివైంది. తప్పిందే చాలని చూస్తుంది. నువ్వు మాత్రం అత్తగారికే చేస్తావా? ఆడబడుచుకే చేస్తావా? తల్లినే చూసు కుంటావా? నీ సంసారం, పిల్లల్నే చూసుకుం టావా? మీ అన్న మాత్రం నెలరోజులైంది ఆవి డెలా వుంది? ఏవిటని ...రా కనుక్కున్నాడా? ఫోనైనా చేసాడా? వదిలించుకుందామని చూస్తున్న నాటకం కాకపోతే? అంతపట్టనట్టుంటాడా? కొడుకైన వాడతనికే లేకపోతే, నాకేం పట్టినట్లు అత్తగారి గురించి?''

అన్నీ విన్న పార్వతమ్మ ఒక్కసారిగా చెవిదు ద్దులు తడుముకుంది. అవి అవధానిగారు తన షష్ఠిపూర్తినాడు ఆమెకి చేయించి ఇచ్చిన కానుక. కూతురి పెళ్ళికోసం అన్నీ అమ్మేయగా, తన ఒంటిమీద మిగిలిన ఆయన కానుక. మర్నాడు అవి అమ్మి, అల్లుడి చేతిలో రెండు వేలు పెట్టి 'చూడు బాబూ! తీసుకొచ్చి నెలరోజులుంచు కుని, వైద్యం చేయించి, పోయిన నా సత్తువ నాకు తిరిగి తెచ్చి ఇచ్చారు. అంతే పదివేలు. నా గమ్యా నికి నేను చేరుకుంటాను. ఇది నేనుండవలసిన స్థానం కాదని నాకూ తెల్సు. కానీ నా ఒంట్లో ఓపి క వచ్చే దాకా వుందామనుకున్నాను. నా మందులకీ వాటికీ అయిన ఖర్చు ఇది. నాల్గురోజుల్లో వెళ్ళిపో తాను'' అని చెప్పేసి గబగబా అక్కడి నుండి తప్పు కుని వంటింట్లోకెళ్ళిపోయింది.

కూరలు, పళ్ళూ కొనుక్కొస్తానని చెప్పిన తల్లి అవి తీసుకుని, బోసిపోయిన చెవులతో రావ డాన్ని గ్రహించిన గౌరికి ఇప్పుడు పూర్తిగా అర్థ మైంది తల్లి ఎక్కడికెళ్ళిందో. అర్థమై ఏం చేయగ లదు? తను పరాధీనమైన ఆడపిల్ల. ఆ కన్నతల్లికి పరాయిపిల్ల తను, ఆమె బాధలకీ, సమస్యలకీ సంబంధం లేని ఆడపిల్ల కదూ! కళ్ళు నీటి చెలమ లవ్వగా విరక్తిగా అనుకుంది గౌరి.

★ ★ ★

బయటికి హుందాగా, అందంగా కనబడ్తున్న ఆ రెండంతస్తుల మేడ గేటు తీసుకుని నెమ్మదిగా లోపలికి వెళ్ళి, గుమ్మంలో నిల బడి- లోపల హాల్లో సోఫాలో ... కూర్చుని, ఎదురుగా వున్న టీపాయ్ మీద కాళ్ళు పెట్టుకుని, పేపర్ చూస్తున్న ప్రముఖ ... కంట్రాక్టర్ జగదీశ్వర్రావుని చూస్తూ, భుజాల నిండా పమిటకొంగు కప్పుకుని కళ్ళలో దైన్యం, ఆత్మాభిమానం కలగల్సి, రెండు చేతులూ జోడించి, ''నమస్కారం బాబుగారూ! జగదీశ్వ ర్రావుగారంటే మీరేనా?'' అంటున్న ఆమెని కొంచెం ఆశ్చర్యంగా చూసి, ''ఔనవును! మీరు..'' అంటూ అర్ధోక్తిలో ఆగి, ప్రతినమ స్కారం చేసి, ఆమె వంక ప్రశ్నార్థకంగా చూశాడు.

''బాబుగారూ! నేను అమరలింగేశ్వరస్వామి గుడి పూజారిగా వున్న వెంకటేశ్వరావధానులుగారి భార్యని. ఈమధ్యనే ఆయన కాలం చేశారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో, పేపర్‌లో మీరిచ్చిన ప్రకటన చూసి వచ్చాను. వయసులో పెద్దదాన్నే అయినా ఈ రెక్కల్లో ఓపిక ఇంకా సన్నగిల్లిపో లేదు. ఈ మనసులో ఆత్మాభిమానం అడుగంటి పోలేదు. అందుచేత నా శేషజీవితానిక్కావాల్సిన తిండీ, బట్టా, నీడ ఈ రెక్కలతోనే సంపాదించు కోవాలనే ఆశయంతో ఇలా వచ్చాను. అమ్మతాన్ని కాకపోయినా, అమృతంలాంటి వంట చేసి పెట్టగ లను. మీ బిడ్డలకు తల్లిలా ఆప్యాయతని, అనురా గాన్ని పంచివ్వగలను. నేనూ ఇద్దరు బిడ్డలకి తల్లినే కనుక''

''చూడండమ్మా! మీవారు అవధానిగారు నాకు బాగా తెలుసు. ఆ ఆలయంలో వారిచేత ఎన్నోసార్లు అర్చనలు, అభిషేకాలు నా పేరున చేయించుకున్నాను. వేదవేదాంగాలు చదివిన పుణ్యమూర్తి. అవధాన్లుగారంటే నాకెంతో గౌరవం. ఈరోజు వారి భార్యాగారైన మిమ్మల్ని మా యింట్లో ఈ స్థానంలో వూహించలేకపో తున్నానమ్మా. మీకే సహాయం కావాలో చెప్పండి చేస్తాను. కానీ..''

''వద్దుబాబుగారూ! వూరికే ఎవరి నుండీ, ఏదీ ఆశించకూడదనీ, ఎవరి సహాయం పొందరాదనీ, ఆయన చెబు తూండే వారు. వారి మాటలు నాకు వేదా క్షరాలే. అందుచేత కొద్దికాలమైనా, నాకు మీరాశ్రయమీయండి. ఈ రెక్కల్లో సత్తువ వున్నంతకాలం నా సేవలు మీకు పంచి, మీ ఆశ్రయాన్ని నేను పొందు తాను. నేను రెక్కలిచ్చి, పెంచి పోషించిన నా బిడ్డలింట, నా ఆత్మాభిమానం చంపుకోకుండా, నాకు పిడికెడు మెతు కులు దొరకలేదు. ఏభై సంవత్సరాల సుదీర్ఘ దాంపత్య జీవితంలో కూడా, ఏనాడూ

## సెన్సేషన్ సృష్టిస్తుందా?

**'నువ్వేకావాలి'తో యువతరం అభిమానాన్ని సంపాదించిన రిచా ఇప్పుడు యూత్ హీరో ఉదయ్‌కిరణ్‌తో కలిసి 'హోలీ'లో నటిస్తోంది. ఎస్.పి.క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తేజ దర్శ కుడు. ఆర్.పి.పట్నాయక్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ నెలాఖరుకి విడుదల కానున్న ఈ చిత్రం ఉదయ్‌కి, రిచాకి కూడా ప్రిస్టేజియస్ చిత్రమే అంటున్నారంతా.**



ఏదీ అడిగి లేదనిపించుకోన నా ఆత్మాభిమానం నా బిడ్డలింట గుప్పెడు మె కుల కోసం చచ్చిపోవటం నేను భరించలేను ఒ బుగారూ! అందుకే ఇలా వచ్చాను. కాదనకండి. ఈ రెక్కల్లో సత్తువ వున్నంతకాలం మీకు సేవ చేస్తాను. ఆ తర్వాత నేను కోకేసుకున్న నాల్గురా ళ్ళు, ఏ వృద్ధాశ్రమానికో ఇచ్చి, చేరిపోతాను''

''అవధానిగారికి వైజా లో కొడుకున్నట్లు విన్నాను. అయినా ఇప్పుడు పరిలా'' అర్థోక్తిలోనే ఆగిపోయిన ఆయనకి సమ ధానమిచ్చింది పార్వతమ్మ.

''తల్లిదండ్రుల ఆత్మా భిమానం దెబ్బతినకుండా వాళ్ళ నాదరించి, న్నం పెట్టగల్గినవాడే నిజమైన కొడుకు బాబు రూ! వారి అహాన్ని అనుక్షణం అణచివేస్తూ, ఒ లికి అన్నం పెడతాననడం, కుక్కని కట్టతో ెట్టి, రొట్టెముక్క వెయ్యటం లాంటిదే. నా ఒ లో వెచ్చదనాన్ని, నా రెక్కల్లోని సత్తువనీ పంచి, వాడికి రెక్కలిచ్చాను. నాకున్న ఇల్లనే ఒక్క ఆ రాన్ని వాడి చేతిలో పెట్టి, నాకాధారమవుతాడ కున్నా. దాన్ని కాస్తా ముందే వాడి స్వంతం చేస కుని, నన్ను పరాయి దాన్నిగా చూడసాగాడు. ాడికెనిమిదేళ్ళప్పుడు వాడి తండ్రి ఉపనయనం చేసి, చెవిలో చెప్పిన గాయత్రీ మంత్రంకన్నా, వా భార్య వాడికి చెప్పిన మాటని విలువైనదిగా భా ్తాడు. కాళ్ళు కడిగి కన్యాదానం చేసిన ఆడపిల్ల పరాధీన అయి, పరాయిపిల్లతో ఏడడుగులు న చి, ఆమెతో కూడా మనింటికొచ్చిన మా కొడ కూ పరాధీనమవడం కన్నా దురదృష్టమేముంది ల్లిదండ్రులకి? నేనూ అలాంటి దురదృష్టతల్లినే బుగారూ!''

''చూడండమ్మా! కొ కు నిరాదరణకి గురైన తల్లిగా మీ ఆవే న అర్థం చేసుకోగలను. నేను మీ ొడుకు లాంటివాడినే! మీది కొ కుచే నిరాదరింపబడిన ఆవేద యితే, నాది శాశ్వతంగా నా అర్ధాం అంతర్ధానమయిన వేదన. హైస్కూల్లో చదువుతున్న ముగ్గురమ్మాయిలు, ఇపుడే కాలే చదువుకొచ్చిన అబ్బాయి, నా ల్లలు. సరిగా ఎలాంటి వ్యక్తి కా లని నేను ప్రకటన ఇచ్చానో, లాగే వున్నారు మీరు. ఈ ఇల్లు ఈ బిడ్డలు మీవాళ్ళుగా, ీ ిగా భావించి, మీకు ఓపిక న్న న్నాళ్ళూ ఇక్కడ నిరభ ంతరంగా, మనశ్శాం ిగా వుండండి.''

పార్వతమ్మ ఆ యిం ట ఐదు సంవత్సరాలుండి, ఓపిక తగ్గిపోయి, జగదీశ్వరరావు ద్వారా ఓ ఓల్డేజిహోమ్‌లో చేరింది. కాలగర్భంలో ఇంకో ఐదేళ్ళు గడిచిపోయాయి. జగదీశ్వర్రావు కొడుక్కి పెళ్ళి సంబంధాలొస్తున్నాయి. అతడు ముంబైలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు.

జగదీశ్వర్రావు సాయంత్రం లాన్‌లో పచార్లు చేస్తుంటే ఇద్దరు అపరిచిత దంపతులు రావటం చూసి ఆగిపోయి, వారిని లోనికాహ్వానించి, ''మీరు..అంటూ అడగబోతుంటే'' ఆ వ్యక్తి అందుకున్నాడు.

''నా పేరు గోవిందరాజావధాని అంటారండి. అవధానుల వెంకటేశ్వరావధాన్లుగారు మా నాన్నగారండి. మా అమ్మాయి బి.యి. చదివింది. మీ అబ్బాయికి సంబంధాలు చూస్తున్నారని విని పేపర్లో మీ అబ్బాయి డీటెయిల్స్ తెల్సుకుని వచ్చాము. నేను ప్రియా ఫైనాన్స్ కంపెనీ ఎమ్.డి.ని. కట్నకానుకలవీ మీరెలాగంటే అలాగే. మీరు ముందు మా అమ్మాయిని చూసి నచ్చితే, అన్నీ సెటిల్ చేసుకోవచ్చు'' చెప్పాడు గోవిందు.

''మాకు కట్నకానుకలకన్నా కూడా కుటుంబం, సంప్రదాయం ముఖ్యం. అవధానుల పార్వతమ్మగారు మీ అమ్మగారే కదూ! పది సంవత్సరాల క్రితం మీ నిరాదరణకి గురై నేనిచ్చిన ప్రకటన చూసి, మా యింట్లో వంట మనిషిగా వుండి తర్వాత ఓల్డేజిహోమ్‌లో, కొడుక్కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తూ అశాంతిగా రోజులు వెళ్ళమారుస్తున్న దీనురాలు పార్వతమ్మగారి ఒక్కగానొక్క గ్రేట్‌సన్ గోవిందావధాని మీరే నన్నమాట. మీరు మీ తల్లిని నిరాదరించి నిర్లక్ష్యం చేసి గెంటేస్తే, రేపు మీ అమ్మాయికి మీ పోలికే వచ్చి, నన్ను గెంటి వెయ్యదని గ్యారంటీ ఏముంది? విత్తనం ఒకటైతే, మొక్క వేరే ఎందుకు మొలుస్తుంది? రేపు నేనూ ఆ దీనురాలు పార్వతమ్మగారిలాగే ఓల్డేజి హోమ్ వెదుక్కురావాల్సొస్తే, నా పనేంగాను? నాకూ వాడొక్కగానొక్క కొడుకే మరి''

గోవిందు, అతడి భార్య ముఖాలు కత్తివేటుకి నెత్తుటి చుక్కలేనట్లు పాలిపోగా, అవమానభారంతో నిలబడిపోగా జగదీశ్వర్రావు కంటిన్యూ చేశాడు.

''చూడు మిస్టర్ గోవిందరాజులూ! మానవ సంబంధాలన్నీ మానవత్వపు బంధాలే అనుకుంటే, భవిష్యత్తులో అవి మరో మంచి బంధానికి దారితీయొచ్చు. అలాకాకుండా, ఆర్థిక బంధాలే అనుకుంటే అవి భవిష్యత్తులో కలుపుకోవాలనే బంధాలకిలా వక్రభాష్యం కూడా చెప్పొచ్చు. నా కొడుక్కి మంచి, మానవత్వం, మర్యాద, కట్నకానుకలుగా తెచ్చే అమ్మాయి కావాలిగానీ, నీలా కన్నతల్లినే నిరాదరించి అశాంతిపాలు చేసే వాడి కూతురు కాదు. సారీ! మీరిక వెళ్ళిరావచ్చు'' స్థిరంగా చెప్పాడు జగదీశ్వర్రావు.

వంచిన తలలు ఎత్తకుండానే, అవమానభారాన్ని మోస్తూ బరువుగా అడుగులేస్తూ వెనుదిరిగి వెళ్తున్న ఆ దంపతులను చూస్తూ అనుకున్నాడు జగదీశ్వర్రావు- 'గోవిందరాజులూ! నీకు చెప్పవల్సిన గుణపాఠమే చెప్పానులే. నీలాంటి చెదలు కొడుకులు కారు. మాతృత్వపు నందనవనంలోని కలుపు మొక్కలు'.

*



## లక్కీ ఛాన్స్

'క్యా మస్తీ క్యాథుమ్' ప్రోగ్రాంకి యాంకర్‌గా వ్యవహరిస్తున్న సోనాలీ స్థానంలో రవీనాటాండన్‌ని ఎంపికచేశారు. 'ఈ నెలతో సోనాలీబెంద్రేతో కుదుర్చుకున్న ఒప్పందం ముగియనుంది. అందుకే లేటెస్ట్ సెన్సేషన్ రవీనాని ఎంపికచేశాం. ఇకనుంచి ఈ ప్రోగ్రాంని ఇంకా పకడ్బందీగా నిర్వహించనున్నాం' అంటున్నారు ఆ కార్యక్రమ నిర్వాహకులు. బెస్టాఫ్‌లక్ రవీనా!